**:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::**

**:: రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు – తేది : 10.11.2021 ::**

**:: గానం : శ్రీమతి ద్వారం లక్ష్మి – ప్రొఫెసర్, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ::**

**01.** పల్లవి : వెదకీ వెదకీ చొప్పు లెత్తుచును విచారించితిని ఇన్నాళ్లు ।
ఇదివో కంటిని శ్రీ వేంకటగిరి యెదుటనే నీ శ్రీపాదములు ॥ ॥ వెదకీ వెదకీ ॥

**02.** చరణం : ఘనతులసీ కాననంబులో కాఁపురము సేతువు అనఁగాను ।
అనిశమ్ముఁ పద్మవనంబునను ఆడుచునుండుదు వనఁగాను ।
నిను నీ దాసులు పాడేచోట్ల నెలవై ఆలింతు వనఁగాను
ఇనమండలమున నుండుదు వనఁగా ఈమాట విని నేను ॥ ॥ వెదకీ వెదకీ ॥

**03.** చరణం : పైకొని క్షీరాంబుధిలో నెప్పుడు పవళించి వుందువు అనఁగాను ।
వైకుంఠంబున వెలుఁగొందుచు సర్వము భావించే వనఁగాను ।
దాకొని జీవులలో ఎప్పుడు అంతర్యామివై వుందువు అనఁగాను ।
లోకము నీవై వుండుదు వనఁగా లోలత నీమాట విని నేను ॥ ॥ వెదకీ వెదకీ ॥

**04.** చరణం : పరమయోగీంద్రులు తలపోయుచున్న భావముతో నుందువు అనఁగాను ।
పరిపరి విధముల పుణ్యకర్మము పాయక చరింతువు అనఁగాను ।
గరిమల నీ వెప్పుడు అలమేల్మంగ కౌఁగిటిలోవాఁడవు అనఁగాను ।
ఇరవుగ శ్రీ వేంకటేశుఁడ వనఁగా ఈమాట విని నేను ॥ ॥ వెదకీ వెదకీ ॥

\- - -